

# మాలకొండ శతకము

విద్వాన్ శ్రీమాన్ ఇ.వి.రాఘవాచార్యులు







(జిల్లా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత)

కందుకూరు - ప్రకాశం జిల్లా

# మాలకొండ శతకము

1. శ్రీ జనమాన్య విష్ణువును, శ్రీరమ యీధరి నిల్చెదైవమై
ఈ జనులందరిన్ వలచి యిమ్ము వరంబులు మాకు తృప్తిగా
ఈ జనులంత సేవలను ఇవ్వగభక్తిగ మాలకొండపై
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహదైవమా

2. ఓ జనపూజ్యుడా కరుణ నొప్పగ దైవమ! లోక మాన్యుడా
భూజను కావువాడ, కడు పూర్ణత నొప్పగ తృప్తినిచ్చుగా
భూజన దైవమా! రమణ భూపతి భక్తులకావవాయిటన్
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

3. భూజను లెప్పుడున్ వలచి పూజలు సల్పగ భక్తితోనిటన్
ఆజనులంత తృప్తిపలు నాశలు తీరగ తాము కొల్తురున్
ఈ జన మాన్యుడైన ధరణీశ్వరుడైనది మాలకొండయే
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

4. భూజను లెంత భక్తికడు పూజలు చేసియు దీక్ష నొప్పగా
ఈ జన భక్త బృందమిటయింపుగ భక్తి నృసింహధ్యానముల్
తాజరుపన్ సదా వలచి ధర్మము నొప్పగ మాలకొండపై
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

5. ఈ జనులందరున్ కడుగ యీప్సిత మొందగ కావుమందరిన్
ఈజన భక్తులన్ వలచి ఇంపుగ పల్కగ విష్ణు నామముల్
చేజని మాలకొండ దరి చేరగ దైవమ! కావు భక్తులన్
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

51. శ్రీ జగమాతగా నిటయు చేరె నృసింహుని పైన కొండలో
నా జనులంత లక్ష్మియుత నారయసింహుని నామమంద చే
నా జత నప్రజల్ నరిగి నచ్చట కొల్తురు లక్ష్మి దేవియున్
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

52. ఏ జయశీలుడైన పనులెన్ని నృసింహుని జాలిచేత తా
నోజపడంగ తృప్తియు గనొందియు తాము యింటి నందులో
పూజలు చేసి నందరును ముచ్చట భక్తిన చేరి కొల్వగా
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

53. ఏ జయమైన దైవ కృపయే గద పొందగ భక్తిచే సదా
మోజును భక్తి మానవుడు మొందగ కాంక్షలు తాము పొందగా
రాజుగ మెచ్చి వీరికిని రమ్యతనిచ్చును ధర్మదాతగా
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

54. పూజితులైన దేవతలు పుణ్యము నొప్పగ జీవులందరిన్
రాజిత మంద నొప్ప నిట రంజిత లక్ష్మి నృసింహదేవులై
పూజలు పొందియున్ ధరియు పుణ్యము నివ్వగ మాలకొండపై
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

55. ఈ జన నాథు డొప్పెనుగ నీదరి దైవము విష్ణు లక్ష్మి నా
శాజనకంబు దీక్షగను జన్మము చెందియు కొండపై కృపన్
పూజలు చేయ పొందుదురు ముచ్చట నెంతయు లక్ష్మి విష్ణువున్
పూజలు మాలకొండ పలు పుణ్యములిమ్ము నృసింహ దైవమా

91. జాజియు మల్లెగన్నెరయు చక్కని వాసనలిచ్చు నందమున్
లేజిగురాకుతో తులసి లేతగ తెచ్చియు శాస్త్ర పద్ధతిన్
పూజలు వెయ్యినామముల భూరి నృసింహుడ ! లక్ష్మినాధుడా!
పూజలు మాలకొండ పలు పుణ్యము లిమ్ము నృసింహ దైవమా

92. పూజలు శాస్త్ర పద్దతిని పూజిత కోవిదు లెందరో సదా
తా జరిపించి తాము భువి ధన్యులుగా కడుముక్తి చెందగా
రాజని భక్తి విద్యలును రాకను మోక్షము పొందురెందరో
పూజలు మాలకొండ పలు పుణ్యము లిమ్ము నృసింహ దైవమా

93. నైజముగా విశాల గుహలన్ శివలింగము నొప్ప మాలకొం
డన్ జనులందు విష్ణు శివుడా యను బేధము లేక భక్తి నెం
తో జరుపన్ సదామదిని తూలుతు భక్తిగ పొందు మీకృపన్
పూజలు మాలకొండ పలు పుణ్యము లిమ్ము నృసింహ దైవమా

94. రంజితమొప్పగా సుగిరిరాజిత లక్ష్మినృసింహునెంతగా
తేజిత మొందగా శివుని తృప్తిగ పార్వతి దేవినే యిలన్
ఈ జగవేల్పుగా దిగువ నింపుగ సేవలు చేయ భక్తియున్
పూజలు మాలకొండ పలు పుణ్యము లిమ్ము నృసింహ దైవమా

95. మోజుగ నెంత భక్తి నిట పూజలతో తిలికించి యెందరో
భూజములెన్ని పర్వతము ముచ్చట గొల్ప విహార యాత్రగా
నాజని మాలకొండ కడునర్చన చేయగ మీకు దైవమా
పూజలు మాలకొండ పలు పుణ్యము లిమ్ము నృసింహ దైవమా

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Malakonda+Satakamu

* * *